# దివ్యాంజనము

ఒకానొకదేశంలో ఒకానొక రాజుకు అతని తండ్రి ఎక్కువ సామ్రాజ్యాన్ని, తక్కువ తెలివిని వదిలిపెట్టి చనిపోయాడు. అతనికి ఒక రాకుమారితో వివాహం జరిగింది. ఆమె తెలివికూడా అంత మాత్రమే! వారికి ఒక కుమార్తె కలిగింది.

ఆ అమ్మాయి చాలా చక్కగా వుండేది. అందుకు ఆ తలిదండ్రులు తమను తాము అభినందించుకున్నారుకూడా! అయితే ఆ బూరె బుగ్గలను చూసి దుఃఖంతో "అయ్యో! ఏమిపిల్ల! ఎంత చిన్నది! బోసినోరు! బట్టతల! పిశాచం!" అని విలపించారు.

ఆస్థానవైద్యులు ఎన్నివిధాలనో చెప్పారు. పసిపిల్లలు అలాగే వుంటారనీ, జుట్టు ఒత్తుగా వుండదనీ, పళ్లు వుండవనీ దుఃఖించ నవసరంలేదనీ నచ్చచెప్పారు. కాని రాజు, రాణి వారి మాటలను ఆలకించలేదు. "రాచబిడ్డ అందరిపిల్లల్లా వుంటుందా?" అని రాజూ, రాణీ ప్రశ్నించారు.

రాజవైద్యులు నిరుత్సాహులైనారు. రాజదంపతులు తమకు కలిగిన "అనాకారి" బిడ్డను చూసి అసహ్యించుకున్నారు. దేశంలోని వైద్యుల నందరనూ సమావేశపరిచారు. తమబిడ్డ ఆరోగ్యాన్ని సరి చేయలేరా? అని ప్రశ్నించారు. "మాబిడ్డను పొడవుగా ఎదిగేలాగ, జుట్టు ఒత్తుగా పెరిగేలాగ, పళ్లు అన్నీ వచ్చేలాగ చెయ్యగలిగే మందును తయారుచెయ్యవలసిందని మీకు ఆజ్ఞాపిస్తున్నాను. నాయీ ఆజ్ఞను మీరు నిర్వర్తించకపోయిన పక్షంలో మీలో ప్రతి ఒక్కనిని బెత్తంతో మోదిస్తాను."

ఈ హెచ్చరికతో వైద్యసమ్మేళనం గజగజలాడిపోయింది. సృష్టికి ప్రతిసృష్టి చెయ్యగలరా? వైద్యులలో కోలాహలం రేగింది. కాని రాజు చలించలేదు.

**కె. రామచంద్రరావు**

"నాకు తెలుసు. నేను రాజును. నానిర్ణయం సరియైనది. అది ఖాయమైనది. అయిదునిమిషాలలో మీరు నిర్ణయించుకోవాలి. మందుఇస్తారా? బెత్తం దెబ్బలను తింటారా?" అంటూనే ముందుగా సింహాసనం దిగి వచ్చేశారు రాజదంపతులు.

తిరిగి వైద్యసమూహంలో సర్వత్రా భయం వ్యాపించింది. నాలుగున్నర నిమిషాలు గడిచిపోయాయి. తిరిగి రాజు ప్రవేశిస్తాడని తెలియజేసే మొదటిగంట మ్రోగింది. సభ అంతటా నిశ్శబ్దం తాండవమాడుతూంది.

రెండవగంట మ్రోగింది...

మూడవగంట మ్రోగింది...

తలుపులు తెరుచుకున్నాయి. సాయుధభటులు ముందు రాగా రాజదంపతులు తీవిగా ప్రవేశించారు సింహాసనాన్ని అధిష్ఠించారు.

"ఏమైంది ఘనవైద్యుల్లారా? ఏమి నిర్ణయించారు?" రాజు ప్రశ్నించాడు. ఎవరూ సమాధాన మివ్వలేదు.

"ఏమిటి? ఇదేనా మీ ప్రభుభక్తి! మీరంతా శిక్షనే వాంఛిస్తున్నారన్నమాట! అయితే సరే!" అంటూ రాజు ముఖ్యసేనాధిపతిని ఉద్దేశించి ఏమో చెప్పబోతుండగా ఒక వృద్ధవైద్యుడు లేచి "మహాప్రభూ! తమ ఆజ్ఞను శిరసావహించడానికే మేము నిశ్చయించాము. ఒక అద్భుతమైన అంజనమును తయారుచేయుటకు మేము సిద్ధముగా నున్నాము. అది రాకుమార్తె పుష్టిగా ఎదుగుటకును, కేశములు వృద్ధిపొందుటకును, పళ్లు అన్నీ వచ్చుటకును దివ్యముగా పనిచేయును" అని విన్నవించాడు.

"ఏమిటా అంజనము?" అని రాజు ప్రశ్నించాడు.

"నాలుగువందల డబ్బైఅయిదు వనమూలికలు, మూడువందల పన్నెండు రసాయనములు, ఒకవందా ఇరవై రెండురకముల రసములు కలిపి ఈ అంజనమును తయారుచేసెదము...కాని..."

"ఏమిటి కాని...?"

"కాని తమరు తొందరపడినట్లుగా ఆ దివ్యాంజనమును అయిదు

నిమిషాలలో తయారించలేము ప్రభూ."

"ఎందుచేత? నేను ఆజ్ఞాపించాను కదా? నేను రాజును. మరవకండి."

"ఎందుచేతనంటే రాజశక్తి ఎంతటి బలమైనదైనా అది కొన్ని సమయాల్లో ప్రభావాన్ని కొంత వరకు కోల్పోతుంది రాజా! రాకుమార్తెలో అభివృద్ధిని కనబరచే ఈ మందును తయారించేందుకు ఒకానొక మొక్క అవసరం. ఆ మొక్కను నాల్గవపర్యాయం పుష్పించిన ప్రథమ ప్రభాతసమయాన పెల్లగించి తీసుకురావాలి ఆ మొక్క రెండుసంవత్సరాలకు ఒకసారి పుష్పిస్తుంది. అదేవిధంగా ఈ సందర్భంలో వుపయోగించే ఒకానొక రాయి మనదేశంలో ఉత్తరాన ఉన్న పర్వతశిఖరాగ్రాన లభ్యమవుతుంది. అది అంజనం తయారు చేసేసమయానికి రెండవతూరి మంచుకరిగేస్థితిలో వుండాలి. ఇప్పుడు ఆ పర్వతాల్లో మంచు ప్రతి ఆరు సంవత్సరాలకు కరుగుతూవుంది."

"అంటే మీ ఉద్దేశం?"

"నాఉద్దేశం తమరు సహనంతో వేచివుండాలని ప్రభూ! అయితే ఫలితంవిషయంలో మేము హామీ యివ్వగలం. మా అంజనం రాకుమార్తె పొడవుగా బలంగా ఎదుగుటకు, నల్లని శిరోజములు, తెల్లని పళ్లు వచ్చుటకు నిశ్చయంగా పనిచెయ్యగలదు అయితే అందుకు కొంత వ్యవధి అవసరము."

"అంటే ఒకవారం చాలునా?" అని రాణి ప్రశ్నించింది.

"చాలదు మహారాణీ! పన్నెండు సంవత్సరాలు సరిపోవచ్చునని మా అంచనా. ఈ పన్నెండు సంవత్సరములూ రాకుమార్తె మా అధీనంలో, మా పోషణలో వుండాలి. ఆమెను రాజబంధువులు కాని, ఆస్థానమువారెవరుకాని దర్శించరాదు ప్రభూ! ఆ వ్యవధి అనంతరము మా కృషి ఫలించనిపక్షంలో మాఅంతట మేము వైద్యశాస్త్రము బూటకమని అంగీకరించి ప్రకటించెదము. అంతేకాదు మా కుత్తుకలను ఉత్తరించమని వేడెదము"



ఉరాంగ్ ఉటాంగ్ — ఫోటో: పి. గురుమూర్తి—మద్రాసు

"మీ అభిప్రాయ మేమి?" అని రాణీని రాజు అడిగాడు.

"ఇది చాలా న్యాయముగా ఉన్నట్లు కనబడుతూ వుంది. వారు కోరినవ్యవధిని వారికివ్వండి. అనంతరంమాత్రం తమరు నిర్దయగా ఉండవలెనని నాకోరిక" అని రాణి తన అభిప్రాయాన్ని వెల్లడించింది.

* * *

పన్నెండు సంవత్సరాల అనంతరం వైద్యశాస్త్రం తన శక్తిని రుజువు చేసుకున్నది.

వైద్యులయొక్క అవిరళ కృషి ఫలితంగా రాకుమార్తెకు మంచి బలమైన శరీరము, నల్లని కేశములు, తెల్లని పళ్లూ వచ్చాయి. అని ఎదిగి

## ★ మామిడి ★

(9వ పేజీ తరువాయి)

రిచ్చిన అంటుమామిడితోట నీవు కోరగ వ్రాసి యిచ్చినాను" అని సుబ్బిశెట్టి పాత్ర చేత ఏడిపిస్తాడు నాటక కర్త. నిజానికి అది సుబ్బిశెట్టి ఏడుపు కాదు. మనవారికి మామిడి తోటలమీద మనుకారానికి మచ్చుముక్క వంటి పద్యపాదం అది. "మంత్రాలకు మామిడికాయలు రాలవు"అనేది మన సామెతల్లో ఒకటి. స్త్రీల పాటల్లో "పండుపాట" అనేది ఒకటి వుంది. అందులో అభివర్ణిత మైన పండు మామిడిపండు. పిల్లలకు చెప్పే కథలు చాలావరకు, అనగనగా ఒక రాజు, ఆ రాజుకు ఒక రాణీ, వారికి పిల్లలు లేక పోవడం, దానధర్మాలు, జపతపాలు, పూజాపునస్కారాలు చేయడం, గుళ్లు, గోపురాలు, సత్రాలు కట్టించడం, తటాకాలు త్రవ్వించడం, పస్తులు, ప్రాణాచారాలు పడడం జరిగిన తర్వాత వారి కుల దేవత కలలో కనిపించడం, ఊరికి ఉత్తరాన, దారికి దక్షిణాన వుండే మంత్రాల మామిడి చెట్టులోని పండు తెచ్చి రాణీకిచ్చి తినిపించడం' ఆ రాజు ఆశకు గంపెడు కోసినా చెట్టు దిగేసరికి చేతికి ఒకటే మిగలడం, ఈశ్వరుడిచ్చిన ఫలం ఇంతేనని నమ్మి ఇంటికి తీసుకుపోయి రాణీకిస్తే ఆవిడ దానిని అతిభక్తితో స్వీకరించి గర్భంధరించి సుముహూర్తంలో సుపుత్రుణ్ణి కనడంలో ప్రారంభమయ్యేవే. "ఒక్క సందుకన్నా ఎక్కువ ఇంటే, కథలోనైనా సరె) రాణీకి కడుపు రావడం బదులు కడుపు నొప్పి రావచ్చునుకదా?" అని ఎవరైనా కొంటెప్రశ్న వేస్తారని ముందుగానే ఊహించి ఆ కథల్లో ఆకాలం కథకులు ఆ రాణీలచేత ఒక్కొక్క పండే తినిపించి నారు. ఇది ఉత్తమ కథక లక్షణానికి చక్కని నిదర్శనం.

మరణవేదన పడుతూ మరుక్షణం లో శాశ్వతంగా కన్ను మూయబోయే రాజమాతకు "రామా కృష్ణా" అనుకోడానికి బదులు మామిడిపండ్లమీద మనసు పోగా, ఆ పండ్లు తెచ్చేలోగా ఆమె ప్రాణంపోవడం, ఆమె ఆత్మశాంతికిగాను బంగారు మామిడి పళ్లె దానంపట్టిన బ్రాహ్మలకు తెనాలి రామయ్య వాతలు పెట్టడం తెలిసిన విషయమే.

మల్గోవా, పీతర్, నీలం, బెంగుళూర్, రుమానీ, రకరకాల పసందులు, దాడి పసందు, (పీమ మామిడిపండుకు పెట్టిన పెద్దపేరు) అంటుమామిడి, కలెక్టరు మమిడి, కొబ్బరి మామిడి, బంగనపల్లి మొదలైన ఎన్నో జాతుల మామిడిపండ్లు వుండికూడా, అసలు మామిడి జాతికి చెందని వానికిన్ని "మామిడి"పదం తగిలించి, అటికమామిడి (ఆకుకూర) ముంతమామిడి, మామిడి అల్లం అనే పేర్లు పెట్టుకోవడం చూస్తే మనకు మామిడిమీద మక్కువ ఎంత ఎక్కువో తెలుస్తుంది. ఇవన్నీ చాలక పుల్లమామిడాకు అని ఇంకొకటుంది. అది పచ్చడికి పసందుగా వుంటుంది.

మామిడిపండ్ల రసాన్ని ఎండించి తాండ్ర తయారుచేస్తారు. తాండ్ర ప్రసక్తి వచ్చినప్పుడు బొబ్బిలి పులి, తాండ్రపాపారాయుడు తలపుకు వస్తాడు తాండ్ర చెట్టంటూ ఒకటి వుంది. దానికీ తాండ్రకూ సంబంధం లేదు. తాండ్రవారు గాక, చిరమామిళ్ల, మామిడిపూడివారున్నూ వున్నారు. మామిడి సింగన్న మంత్రి పేరు సాహితీ పరులకు చక్కగా తెలుసును.

"మాంగా మాలై" (మామిడి కాయల హారం) అనేది ఒక బంగారు నగ. "మామిడి పండు ముడి" వచ్చేటట్లు చీర కడతారు కూడా. ఉగాది పచ్చడికి మామిడి పిందెలు ముఖ్యం. మామిడిచెట్టు మొలిస్తేనే గారడి వాని విద్యాప్రదర్శనంలో మోజు పుడుతుంది. మామిడాకులతో విస్తళ్ళు కుడతారు మామిడాకుతో పళ్లు తోముకొనే

---

## దివ్యాంజనము

ఆగిపో లేదు. ఇంకా పెరుగుతూనే వున్నాయి.

ఆ రాజ్యానికి తరువాత వారసురాలు ఆమెయేకనుక ఆమెను విజ్ఞానవంతురాలుగా, వివేకవంతురాలుగా చెయ్యడంలో వైద్యులు శ్రద్ధ తీసుకున్నారు. తలిదండ్రుల వద్దనే ఆమె వుండినపక్షంలో ఆమె కూడా వారివలెనే బుద్ధిహీనగా, తెలివి తక్కువగా పెరిగివుండేదని ప్రజల అభిప్రాయం. అందుచేత రాజు, రాణీకంటే ఆ ప్రజలు వైద్య ప్రముఖులకు భక్త్యంజలులను, కృతజ్ఞతను వెల్లడించారు.

(ఫ్రెంచికథకు అనుకృతి)

---


## రాజూ - పేద

మూలం:

మార్క్ ట్వేన్

అనువాదం:

నండూరి రామమోహనరావు

---

శ్రీమదాంధ్ర

మహాభారతము

ఉద్యోగపర్వము

వెల రూ. 1-0-0

ఆంధ్రగ్రంథమాల,

మదరాసు-1

---

ప్రఖ్యాత ఫ్రెంచి నవలాకారుడు

విక్టర్ హ్యూగో రచించిన

★ ఘంటారావం ★

నవలకు పుస్తకరూపంలో తెనుగు అనువాదం

అనువాదకులు సూరంపూడి సీతారామ్

వెల రు: 1-8-0 పోస్టుఖర్చులు ప్రత్యేకము

ఆంధ్రగ్రంథమాల,

మదరాసు-1.